# అంతటా.. గణతంత్ర వేడుకలు

స్వతంత్ర భారత దేశంలో 76వ గణతంత్ర దినోత్సవాన్ని ఆదివారం ఖైరతాబాద్, జూబ్లీహిల్స్, రాజేంద్రనగర్ నియోజకవర్గాల్లో ఘనంగా జరుపుకున్నారు. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో జాతీయ జెండాలను ఆవిష్కరించారు. ప్రజాప్రతినిధులు, అధికారులు, వివిధ పార్టీల, సంఘాల నాయకులు పాల్గొన్నారు. పాఠశాలల్లో జాతీయజెండా ఆవిష్కరించి చిన్నారులకు మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా భారత రాజ్యాంగ ఔన్నత్యాన్ని కొనియాడారు. రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ద్వారానే రాజ్యాంగ ఫలాలు అందుతున్నాయన్నారు.



బంజారాహిల్స్ : కేబీఆర్ పార్కు వద్ద ఫిక్కీ లేడీ ఆర్గనైజేషన్ సభ్యులతో కలిసి గణతంత్ర దినోత్సవంలో పాల్గొన్న జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి



ఎర్రగడ్డ : బోరబండలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్



వ్యవసాయ యూనివర్సిటీ : పరిపాలనా భవన్‌లో జాతీయజెండా ఎగురవేస్తున్న వీసీ అల్దాస్ జానయ్య



వ్యవసాయ యూనివర్సిటీ : ఉద్యాన కళాశాలలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న అసోసియేట్ డీన్ ప్రశాంత్, పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థులు



బండ్లగూడ : తెలంగాణ పోలీస్ అకాడమీలో జాతీయజెండాకు వందనం సమర్పిస్తున్న డైరెక్టర్ అభిలాష బిష్త్, పాల్గొన్న పోలీస్ అధికారులు



ఖైరతాబాద్ : నిమ్స్ దవాఖానలో ఉత్తమ సేవలందించిన సిబ్బందికి షీల్డులు, ప్రశంసాపత్రాలను అందజేస్తున్న డైరెక్టర్ డాక్టర్ నగరి బీరప్ప



వెంగళరావునగర్ : నలంద స్కూల్‌లో గణతంత్ర వేడుకలకు విచ్చేస్తున్న భారత రాయబారి దీపక్ వోహ్రా



శంషాబాద్‌రూరల్ : శంషాబాద్‌లో జాతీయజెండా ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మోహన్‌రావు తదితరులు



ఖైరతాబాద్ బడా గణేశ్ చౌరస్తాలో జాతీయ జెండాను ఎగురవేస్తున్న బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి



జూబ్లీహిల్స్ : రహ్మత్‌నగర్ డివిజన్ ఎస్‌పీఆర్ హిల్స్‌లో జెండా ఎగురవేస్తున్న కార్పొరేటర్ సీఎన్ రెడ్డి





జూబ్లీహిల్స్ : సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్‌లో జరిగిన సదస్సులో పాల్గొన్న సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.సుదర్శన్‌రెడ్డి, వక్తలు



షేక్‌పేట్ : సమతా కాలనీలో గణతంత్ర వేడుకల్లో పాల్గొన్న నసీర్ అహ్మద్, ముజీబ్ అహ్మద్ తదితరులు



వెంగళరావునగర్ : అంబేద్కర్ విగ్రహంవద్ద జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న డాక్టర్ రవిశేఖర్‌రెడ్డి



మణికొండ మున్సిపాలిటీలో..



బండ్లగూడ : మాధవినగర్‌కాలనీలో జాతీయ జెండాను ఆవిష్కరించిన బీఆర్ఎస్ నాయకులు రాముడుయాదవ్



హిమాయత్‌నగర్: ఆక్స్‌ఫర్డ్ గ్రామర్ స్కూల్‌లో..



మైలార్‌దేవ్‌పల్లి : హైదర్‌గూడ చౌరస్తాలో జాతీయజెండా ఎగరవేస్తున్న చిట్టిగారి చిన్న తదితరులు



మణికొండ మున్సిపాలిటీలో..



ఖైరతాబాద్ : ప్రెస్‌క్లబ్‌లో జాతీయజెండా ఆవిష్కరించిన వేణుగోపాలనాయుడు



హిమాయత్‌నగర్‌లో గణతంత్ర ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ జె.హేమలతయాదవ్, బీఆర్ఎస్ నాయకులు



మైలార్‌దేవ్‌పల్లి : కాటేదాన్‌లో జాతీయజెండాను ఆవిష్కరిస్తున్న కార్పొరేటర్ తోకల శ్రీనివాస్‌రెడ్డి తదితరులు



ఎర్రగడ్డలో..




బండ్లగూడ : లక్ష్మీరామ్‌హరన్ అపార్ట్‌మెంట్‌లో జాతీయజెండా ఆవిష్కరణలో పాల్గొన్న రాజేంద్రనగర్ డిప్యూటీ కమిషనర్ రవికుమార్



బంజారాహిల్స్ : గురుబ్రహ్మనగర్ బస్తీలో జెండా వందనంలో పాల్గొన్న జూబ్లీహిల్స్ కార్పొరేటర్ వెల్దండ వెంకటేశ్



ఖైరతాబాద్: రాజ్‌భవన్ హైస్కూల్‌లో యోగాసనాలు వేస్తున్న విద్యార్థులు



ఖైరతాబాద్ : హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి చేతుల మీదుగా ప్రశంసా పత్రాన్ని అందుకుంటున్న నిమ్స్ ఆరోగ్యశ్రీ ఉద్యోగి మహేశ్‌కుమార్



బంజారాహిల్స్ : వెంకటేశ్వరకాలనీ డివిజన్‌లో రిపబ్లిక్ డే వేడుకల్లో పాల్గొన్న కార్పొరేటర్ మన్నె కవితారెడ్డి



జూబ్లీహిల్స్ : రహ్మత్‌నగర్ శాఖాగ్రంథాలయంలో జాతీయ జెండా ఆవిష్కరిస్తున్న నగర గ్రంథాలయ సంస్థ చైర్మన్ కె.ఉపేందర్‌రెడ్డి

## ప్రపంచంలోనే భారత రాజ్యాంగం గొప్పది

- జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్



జూబ్లీహిల్స్ : యూసుఫ్‌గూడలోని జీహెచ్ఎంసీ 19వ సర్కిల్ కార్యాలయంలో జాతీయ జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్

జూబ్లీహిల్స్,జనవరి26ః ప్రపంచంలోనే భారత రాజ్యాంగం గొప్పదని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ పేర్కొన్నారు. రాజ్యాంగ ఫలాలను అందరికీ అందించేలా ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఆదివారం గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని యూసుఫ్‌గూడ జీహెచ్ఎంసీ 19 వ సర్కిల్ కార్యాలయంలో ఆయన జాతీయ జెండా ఎగురవేసి మాట్లాడారు. కార్యక్రమంలో కార్పొరేటర్ రాజ్‌కుమార్ పటేల్, డిప్యూటీ కమిషనర్ జాకియా సుల్తానా, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు. యూసుఫ్‌గూడ బస్తీ కూడలి, శ్రీకృష్ణానగర్ లేబర్ అడ్డా, రహ్మత్‌నగర్ చౌరస్తా, కార్మిక నగర్ కూడలి, ఎస్‌పీఆర్ హిల్స్‌లలో ఎమ్మెల్యే గోపినాథ్ జాతీయ జెండా ఎగురవేశారు. రహ్మత్‌నగర్ డివిజన్‌లోని అన్ని బస్తీల్లో కార్పొరేటర్ సీఎన్ రెడ్డి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు.

**బోరబండ, ఎర్రగడ్డ డివిజన్‌లో..**

ఎర్రగడ్డ : గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆదివారం జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ బోరబండ, ఎర్రగడ్డ డివిజన్లలో త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. డివిజన్ల అధ్యక్షులు కృష్ణమోహన్, సంజీవ, పార్టీ నాయకులు రమేశ్‌యాదవ్, లడ్డు, శివ తదితరులు పాల్గొన్నారు.





## ఇండ్లు ఉన్నోళ్లకే మళ్లీ ఇస్తారా..?

- సుల్తాన్‌పల్లిలో అధికారులతో పేదల వాగ్వాదం
- పలువురు లబ్ధిదారులకు ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి పథకాల అందజేత
- పాల్గొన్న కలెక్టర్ నారాయణరెడ్డి



శంషాబాద్ రూరల్, జనవరి 26 : పేదలకు పథకాలు అందిస్తామని గొప్పలు చెబుతున్న ప్రభుత్వం వాటిని అమలు చేయడంలేదని ప్రజలు మండి పడుతున్నారు. ఆదివారం శంషాబాద్ మండలం సుల్తాన్‌పల్లి గ్రామంలో జరిగిన రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోస పథకాల పంపిణీలో ప్రజలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. ఎమ్మెల్సీ, ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్‌రెడ్డి ముఖ్య అతిథి పాల్గొన్న ఈ కార్యక్రమంలో ఆయన వెళ్లిపోయిన తర్వాత తమకు పథకాలు అందలేదని పలువురు అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బంగ్లాలు, భూములు ఉన్నవారికే పథకాలు వచ్చాయని, మాకు మాత్రం ఇందిరమ్మ ఇండ్లు రాలేదని పేర్కొన్నారు. అధికారులు స్పందించి వారికి నచ్చజెప్పి పంపించారు.

**అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం : ప్రభుత్వ చీఫ్ విప్**

అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రభుత్వ చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. సుల్తాన్‌పల్లిలో రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస, రైతు భరోస పథకాలను లబ్ధిదారులకు ఆయన పంపిణీ చేసి మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందజేయడం ప్రభుత్వం, అధికారులు ప్రత్యేక చొరవతీసుకుంటున్నట్లు వివరించారు. కలెక్టర్ నారాయణరెడ్డి అనర్హులకు పథకాలు చేరకుండా స్థానికంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

కార్యక్రమంలో జిల్లా డిప్యూటీ కలెక్టర్ ప్రతిమాసింగ్, రాజేంద్రనగర్ ఆర్డీవో వెంకట్ రెడ్డి, తహసీల్దార్ రవీందర్‌దత్,ఎంపీడీవో మున్ని, శంషా బాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ సుష్మారెడ్డి, వైస్ చైర్మన్ గోపాల్, డీసీసీబీ డైరక్టర్ సతీశ్, మాజీ సర్పంచ్ దండు ఇస్తారి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ సర్కారుకు అంబేద్కర్‌పై గౌరవం లేదు..



125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద జాతీయ జెండా పట్టుకొని నిరసన తెలుపుతున్న బీఆర్ఎస్ మన్నె గోవర్ధన్‌రెడ్డి తదితరులు

ఖైరతాబాద్, జనవరి 26 : రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అంటే కాంగ్రెస్ సర్కారుకు గౌరవం లేదని బీఆర్ఎస్ ఖైరతాబాద్ నియోజకవర్గ ఇన్‌చార్జి మన్నె గోవర్ధన్‌రెడ్డి ఆరోపించారు. ఎన్టీఆర్ మార్గ్‌లోని 125 అడుగుల అంబేద్కర్ విగ్రహం వద్ద ఆదివారం జాతీయ జెండా పట్టుకొని కాంగ్రెస్ వైఖరిని నిరసించారు. గణతంత్ర దినోత్సవం నాడు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసేందుకు అధికార పార్టీ నాయకులు రాకపోవడం విచారకరమన్నారు. బీఆర్ఎస్ హయాంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచంలోనే ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని ప్రతిష్టించారని గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఏర్పాటు చేసిన విగ్రహాన్ని సీఎం రేవంత్ రెడ్డి కావాలనే నిర్లక్ష్యం చేస్తున్నారన్నారు. కాంగ్రెస్ సర్కారు కక్ష పూరితంగా 125 అడుగుల అంబేద్కర్ విగ్రహాన్ని నిర్లక్ష్యం చేస్తుందని విమర్శించా రు. కాంగ్రెస్ ప్రభుత్వం తన వైఖరిని మార్చుకోకుంటే ప్రజలే బుద్ధిచెబుతారన్నారు.

## 50 ఏండ్లకు కలిసిన పూర్వ విద్యార్థులు



శంషాబాద్ రూరల్, జనవరి 26 : యాభై ఏండ్ల క్రితం కలిసి చదివిన విద్యార్థులంతా ఆదివారం ఆత్మీయ సమ్మేళనంలో కలుసుకున్నారు. శంషాబాద్ పట్టణంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో 1975–76 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆదివారం స్థానిక ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో కలుసుకున్నారు. వారి జ్ఞాపకాలను నెమరువేసుకొని ఆనందంగా గడిపారు. మాజీ ఎంపీపీ చెక్కల ఎల్లయ్యాముదిరాజ్, భూనేటి ఆశోక్, సురేందర్‌రెడ్డి, ధన్‌రాజ్‌యాదవ్,కిష్టయ్య, భిక్షపతి,శంకరప్పల ఆధ్వర్యంలో 50 మంది కలిసి సమ్మేళనం జరుపుకున్నారు.

## ‘చర్చి వ్యవహారంలో రాజకీయ జోక్యం తగదు’



హిమాయత్‌నగర్,జనవరి 26: చిక్కడపల్లి, గోల్కొండ చౌరస్తా సమీపంలోని హెబ్రోన్ చర్చి వ్యవహారంలో రాజకీయ జోక్యం తగదని క్రైస్తవ ధర్మ ప్రచార పరిరక్షణ సమితి జాతీయ అధ్యక్షుడు జెరుషలేం మత్తయ్య పేర్కొన్నారు. గత కొంతకాలంగా చర్చిట్రస్ట్, సొసైటీ గ్రూప్‌ల మధ్య కొనసాగుతున్న వివాదాలను సాకుగా తీసుకుని మాజీ ఎమ్మెల్సీ రాజేశ్వరరావు దోపిడీ చేయాలని కుట్ర పనుతున్నారని ఆరోపించారు. ఆదివారం హైదర్‌గూడలోని ఎన్ఎస్ఎస్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హెబ్రోన్ చర్చితో రాజేశ్వర రావు, క్రిస్టియన్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జైన్, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నకు సంబంధం లేదన్నారు. సొసైటీకి అనుకూలంగా కోర్టు తీర్పు వచ్చేందుకు కృషి చేస్తానని నమ్మించి వీరాచారి వద్ద లక్షలాది రూపాయలను రాజేశ్వరరావు దోచుకుంటున్నారని ఆరోపించారు. నకిలీ క్రైస్తవ సంఘాల ప్రతినిధులను అడ్డం పెట్టుకుని దోపిడీకి తెరలేపారని, వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పద్మశ్రీ మంద కృష్ణమాదిగకు శుభాకాంక్షలు



మైలార్‌దేవ్‌పల్లి, జనవరి 26: దళితుల అభివృద్ధికి అలుపెరుగని పోరాటం చేస్తున్న యోధుడు, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణమాదిగకు పద్మశ్రీ పురస్కారం లభించడం గొప్ప విషయమని బీఆర్ఎస్ అత్తాపూర్ డివిజన్ సీనియర్ నాయకుడు గుర్రంపల్లి యాదగిరి అన్నారు. మంద కృష్ణమాదిగను ఆదివారం ఆయన నివాసంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. దళితాభ్యుదయం కోసం అహర్నిశలు కృషి చేస్తున్న నేత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామన్నారు. కార్యక్రమంలో పుప్పాల లక్ష్మణ్ తదితరులున్నారు.

## ప్రజాప్రతినిధులకు ఘనంగా వీడ్కోలు



బండ్లగూడ : జాగీర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఐదేళ్ల పాటు సేవలందించిన ప్రజాప్రతినిధుల పదవీ కాలం ముగిసింది. ఆదివారం మున్సిపల్ కమిషనర్ శరత్‌చంద్ర కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులకు జ్ఞాపికలు అందజేసి వీడ్కోలు పలికారు.